www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 22 నవంబర్ 2023

లాభాల పట్టు..

- మల్బరీ సాగుపై రైతుల ఆసక్తి
- 38 వేల ఎకరాల్లో 1,3623 మెట్రిక్ టన్నుల పట్టు గూళ్లు ఉత్పత్తి
- సిరికల్చర్ హబ్‌తో మహర్దశ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వ్యవసాయ రంగం ఆధునికతను సంతరించుకొని కొత్త పుంతలు తొక్కి రైతుకు మరింత ఆదాయం చేకూరేలా మారుతోంది. రాష్ట్రప్రభుత్వం అందుకు సహకారం అందించడం జరుగుతోంది. ఫలితంగా రైతు సమయానుకూలంగా పంటలు పెట్టి లాభాల వైపు నడుస్తున్నారు. గతంలో పట్టు ఉత్పత్తి చాలా వరకు ఇబ్బందులు కలిగించేది. వివిధ రకాల వ్యాధులు వాటిని సకాలంలో అరికట్టలేక, నీటిపసితి వరుస కరువు వల్ల ఇబ్బందులు పాలవుతూ వచ్చారు. ప్రస్తుతం అలా కాకుండా రైతులకు పట్టుపురుగుల పెంపకం ద్వారా సిరులు కురుస్తున్నాయి. ఏడాదికేడాది విస్తీర్ణం పెంచుతూ లాభాలు పెంపొందించుకొని రైతన్నలు ముందుకు వెళ్తున్నారు. ప్రధానంగా ఈ పంటపై కీటకాలు కానీ చివరకు ఏనుగులు కూడా ఎక్కువ ఆశించకపోవడం వల్ల పడమటి మండలాల్లోని అటవీ ప్రాంతాలకు సమీపంలో ఉన్న గ్రామ రైతులు ఎక్కువ మక్కువ చూపుతూ భారీవిత్తన పంటను సాగు చేస్తున్నారు. మల్బరీ సాగు మరింత పెంచాలని రైతులు, అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా 21, 600 మంది రైతులు సుమారు 38 వేల ఎకరాలలో జిల్లాలోని 29 మండలాలలో ఈ పంటను సాగు చేస్తున్నారు. జిల్లాలో గత 6 నెలలలో 1,3623 మెట్రిక్ టన్నుల పట్టు గూళ్ళు ఉత్పత్తిచేసి సుమారు 690కోట్లు ఆదాయం పొందారంటే జిల్లాలో పట్టు పై పట్టు రైతన్నలు ఏవిధంగా సాధించారో తెలుస్తుంది. ప్రధానంగా బై ఓల్టిన్ రకం 2,764 మెట్రిక్ టన్నులు పండించారు. పట్టుదారం తీసే వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేయడం ద్వారా 1500మంది రీలర్లు ఉపాధి పొందుతున్నారు. అంతేగాక ఈ పంట పెంపకం రోజులలో ఒక ఎకరా సాగు చేసేవారు మరో ముగ్గురు లేదా నలుగురికి ఉపాధి కూడా కల్పించడం జరుగుతుంది. జిల్లాలోని పలమనేరులో సమీపంలోని చాకి పురుగుల పెంపక కేంద్రం, ఆదేవిధంగా కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో చాకి కి సంబంధించిన గుడ్లు లభిస్తుండడం, గుడ్డు పెంపక కేంద్రాలలో ఉన్న వాతావరణ పరిస్థితులు పడమటి ప్రాంతాలలో ఉన్న వాతావరణ పరిస్థితులు ఒకే విధంగా ఉండటం రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఒక్కసారి మల్బరీ పంట వేస్తే 20 సంవత్సరాలు అయినా ఎటువంటి ఇబ్బంది లేకుండా అదే పంటను కొనసాగించవచ్చు. ప్రభుత్వ సహకారంతో నిర్మించుకున్న షెడ్లు సుమారు 30సంవత్సరాల కాలపరిమితి ఉంటాయి. కాబట్టి రైతులు ఈ పంటపై మక్కువ చూపుతున్నారు.

పట్టు పరిశ్రమకు ప్రధానంగా మల్బరీ ఆకు ముఖ్యమైనది. దీనికి సంబంధించి విత్తన కొమ్మలు పెద్ద ఇబ్బంది ఉండదు. ఎవరైతే మల్బరీ సాగు చేస్తున్నారో వారి వద్ద నుంచి కొమ్మలు తెచ్చుకొని ఒక్కో కొమ్మకు రెండు అడుగుల దూరం ఉంచి నాటడం జరుగుతుంది. ఆ విధంగా నాటిన మల్బరీ మొక్కలు చెట్టుగా రూపాంతరం చెందడానికి మొదటిసారి రోజులు సరిపోతుంది. మొక్కలలో ప్రధానంగా చిత్తూరు జిల్లాలో వి1, బరంపురం ప్రధానమైనవి. ఈ రెండు రకాలు రెండవ పంట రావడానికి నెల నుంచి నెలన్నర వ్యవధి మాత్రమే తీసుకోవడం జరుగుతుంది. ఒక్కో ఏడాదిలో ఆరు నుంచి తొమ్మిది పంటలను తీసుకునే అవకాశం మల్బరీలో ఉంది. మొదటగుడ్లు తీసుకురావడం వాటిని పొదిగించడం గ్రామాలలోనే చేసేవారు. వివిధ వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని చాకిపురుగులు కేంద్రం వారు వాటి వద్దనే పురుగులను తయారు అయ్యేంత వరకు ఉంచుకొని రైతులకు ఇస్తున్నారు. ఈవిధంగా ఒక గజు రింగు సైజులో ఉండే మల్బరీ పురుగులు ఒకటిగా భావిస్తారు. అలా 100 గుడ్లు తీసుకువస్తే ప్రస్తుతం 80 కేజీల వరకు పట్టు గూళ్ళు రావడం జరుగుతుంది. ఇందుకోసం ఏర్పాటు చేసుకున్న షెడ్లలో ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా మల్బరీ పురుగుల పెంపకం సాగుతుంది. ఇందులో ప్రధానంగా నాలుగు దశల నెలరోజుల్లోపే ఉంటాయి. అత్యంత శుభ్రతను ఈ షెడ్లలో పాటించడం జరుగుతుంది. చివరి దశలో తిరిగి గూళ్ళు అల్లుకొని మనకు లాభాలు పెంచుతాయి. ఈ మొత్తం ప్రక్రియ 30 రోజుల్లోపు పూర్తి అవుతుంది. మొదట కత్తిరించిన మల్బరీ మొక్కలు తిరిగి వివరించడం 15 రోజులకల్లా అవి కోతకు రావడం జరుగుతూ ఉంటుంది. అలా రెండు ఎకరాలలో మల్బరీసాగు చేసేవారు సంవత్సరానికి 6 పంటలు తీయడం జరుగుతుంది. 100 గుడ్లతో 80 కేజీల వరకు పట్టుగూళ్లు ఉత్పత్తి అవుతుండగా ప్రస్తుతం ధరలు భారీగా ఉండటంతో రైతులకు మంచి ఆదాయం లభిస్తోంది. పట్టుపురుగులకు వేసే మల్బరీ ఆకు విషయంలో వి1 రకం ఎక్కువగా దిగుబడి అవుతుండడంతో ఇతర రకాల కన్నా ఈ రకానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పట్టుగూళ్ళను తయారు చేసుకుంటూ ఈ పంటపై ఎక్కువ మక్కువ చూపడం జరుగుతుంది.

పలమనేరు, కుప్పం నియోజకవర్గాలలో పలు ప్రాంతాలలో గ్రామాలకు గ్రామాలే పట్టు పరిశ్రమపై మక్కువ చూపుతున్నారు. అందుకు ప్రధానకారణం ఈ ప్రాంతాలు ఎక్కువగా అటవీ ప్రాంతాల వైపు ఉండడం, ఏనుగులు ఈ పంటను ఎక్కువ ఆశించకపోవడం ప్రధానంగా భావిస్తున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రోత్సాహం కూడా బాగా ఉండటంతో మరింత విస్తీర్ణంలో పంట సాగు చేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారు. జిల్లాలోని 31 మండలాలలో 27 మండలాల్లో పట్టు సాగు చేస్తున్నారు.

ఏనుగులు పంటల వైపు రావడం లేదు..

- సతీష్, రైతు, బేలుపల్లి పలమనేరు మండలం

మా గ్రామం అటవీ ప్రాంతంలో ఉండటం వల్ల ఏనుగుల కారణంగా పంటలు భారీగా దెబ్బతినడం జరిగేది. ప్రతి పంట చేతికి వచ్చే వరకు నమ్మకం వుండేది కాదు. తరచూ చేతికొచ్చిన పంట నష్టపోయే మాకు పట్టుపరిశ్రమ శాఖ అధికారులు, ఫారెస్ట్ అధికారులతో కలసి పట్టును ప్రోత్సహించడం వల్ల ఏనుగుల గుంపు నుంచి పంటను కాపాడుకొనే ప్రయత్నంలో భాగంగా పట్టుసాగు చేయడం ప్రారంభించాం. అధికారులు చెప్పిన విధంగానే పంటల వైపు ఏనుగులు రాకుండా పక్కకు వెళ్లిపోవడం జరుగుతోంది. ఆ తరవాత గ్రామం మొత్తం సాగు చేయడం మొదలు పెట్టారు. ప్రస్తుతం మాగ్రామంతో పాటు పలు గ్రామాలలో మల్బరీ సాగు జరుగుతోంది. ఇటీవల ధరలు బాగా పెరగడంతో పంటలు రెండు నెలలకోసారి తీయడం, పట్టు గూళ్ళు ధరలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చూసుకుంటూ ఆ మార్కెట్‌కి అమ్ముకోవడం జరుగుతోంది.

మల్బరీ సాగుకు విస్తరణ పెంచుతాం

- శోభారాణి, జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారిణి

రాష్ట్రంలో పట్టు పరిశ్రమపై పట్టు ఉన్నా జిల్లాలలో చిత్తూరు జిల్లా మొదటిస్థానంలో ఉంది. పడమటి ప్రాంతాల్లో భారీగా పట్టుసాగు ఎక్కువగా వుంది. రైతులకు ప్రస్తుతం మంచి ధరలు లభిస్తోంది. సంవత్సరంలో 5, 6 పంటలను తీసుకొంటున్నారు. మరింత విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

ఆన్‌లైన్ అమ్మకాలు....

గతంలో పట్టుగూళ్ల మార్కెట్‌కు వెళ్లి మార్కెటింగ్ చేసుకునే పరిస్థితి ఉండేది. కొన్ని ప్రాంతాలలో అలా కాకుండా పట్టుదారం తీసే వ్యాపారస్తులు నేరుగా గ్రామాలలోకి వెళ్లి ముందే ధరలు కూడా నిర్ణయించుకోవడం జరుగుతుంది. అయితే ఏరోజుకారోజు ఉన్న ధరలను ఆన్లైన్ ద్వారా తెలుసుకొని అమ్ముకుంటున్నారు. దీనివల్ల రైతులకు సిరికల్చర్ పంట ద్వారా సిరులు కురుస్తున్నాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం లభిస్తుందడం ప్రస్తుతం ధరలు మరింత ప్రోత్సాహకంగా ఉండటంతో రైతులు ఈ పంటపై ఎక్కువ మక్కువ చుపుతున్నారు.

డ్రిప్‌తో సాగు ఖర్చు తక్కువ ..

సాగుకు అయ్యే ఖర్చు తక్కువ. ఒకసారి డ్రిప్ వేస్తే పది సంవత్సరాల పాటు ఉంటుంది. కనుక నీటి తడులు కూడా దీనికి చాలా వరకు తక్కువగానే ఇవ్వాల్సి ఉంటుంది. వాతావరణంతోపాటు ప్రస్తుతం వర్షాలు బాగా కురుస్తుండడంతో రైతన్నలు ఈపంటను ఎక్కువగా సాగు చేస్తున్నారు. సిరికల్చర్ ద్వారా సిరులు కురుస్తున్నాయి.

మహిళ గౌరవం కోసం న్యాయపోరాటం

- రోజా స్టేట్‌మెంట్ రికార్డు చేసిన మెజిస్ట్రేట్
- ఎదుగుతున్న మహిళను అణగదొక్కే ప్రయత్నమే వ్యక్తిత్వ హననం
- ఇలా చేసే ప్రతి ఒక్కరు శిక్షించబడాలి : మంత్రి ఆర్కే రోజా

కోర్టు ఆవరణలో న్యాయవాదులతో మాట్లాడుతున్న మంత్రి రోజా

ప్రజాశక్తి- నగరి: మహిళ గౌరవం కోసం మంత్రి ఆర్కేరోజా న్యాయ పోరాటానికి నాంధి పలికారు. తనపై వ్యక్తిత్వ హననానికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పిన మాటపై నిలబడుతూ తన వ్యక్తిత్వంపై నీచపు వ్యాఖ్యలు చేసిన బండారు సత్యనారాయణ, టీవీ5 అసోసియేట్ ఎడిటర్ రాజేంద్రప్రసాద్, గాలి భానుప్రకాష్‌లపై మూడు సెక్షన్ల క్రింద కోర్టు నోటీసులను లాయర్ రవీంద్ర ద్వారా జారీ చేశారు. ఈ కేసుల నమోదు నిమిత్తం మంగళవారం జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టుకు ఆమె హాజరుకాగా మెజిస్ట్రేట్ విష్ణువర్మ ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. కోర్టు నుంచి బయటకు వచ్చిన అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళంటే ఏదైనా అనవచ్చు అనుకునే మగవారికి బుద్ధిచెప్పాలన్నదే తన ప్రయత్నమన్నారు. మహిళను అణగదొక్కాలంటే ఆమె వ్యక్తిత్వాన్ని కించపరిస్తే చాలనుకునే ప్రాచీన సమాజం మారి మహిళలు అభివృద్ధిపథంలో నడుస్తున్నా టీడీపీ నాయకులు మాత్రం మహిళా సాధికారతకు కాలరాస్తున్నారని అన్నారు. తనను అడ్డుతొలగిస్తే వారిని ప్రశ్నించే వారు ఎవరూ ఉండరని ఒక పథకం ప్రకారం తన వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ ప్రెస్‌మీట్లు పెట్టి మాట్లాడటం జరిగిందన్నారు. తొలుత అయ్యన్న పాత్రుడి నుంచి మొదలై బండారు సత్యనారాయణ, టీవీ5 అసోసియేట్ ఎడిటర్ రాజేంద్ర ప్రసాద్, గాలి భాను ప్రకాష్ అంటూ ఒకరి తరువాత ఒకరు తన వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ మాట్లాడారన్నారు. వ్యక్తిత్వం గురించి నలుగురిలో అసహ్యంగా మాట్లాడి భయభ్రాంతులకు గురిచేసి ఆత్మహత్య చేసుకునేలా చేయాలి, నన్ను నా కుటుంబాన్ని శాశ్వతంగా దూరం చేసేయాలి అన్న దుర్బుద్ధే దీనికి కారణమన్నారు. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, ధైర్యంతో ముందుకు నడిచి రాష్ట్ర మంత్రిగా, సినిమాల్లో రాణించిన ఒక సెలబ్రిటీగా తనకే ఈ పరిస్థితి ఉందంటే సాధారణ మహిళ ఇలాంటి వారిని తట్టుకొని ఎలా రాణించగలుగుతుందన్నారు. అలాంటి సాధారణ మహిళ కూడా సమాజంలో గౌరవించబడాలి, ఎలాంటి అడ్డంకులు లేకుండా జీవితంలో రాణించాలనే నా ఈ పోరాటమన్నారు. కోర్టు ఈ కేసును విచారించి వారికి శిక్ష వేస్తుందని నమ్ముతున్నానన్నారు.

మూడు సెక్షన్ల క్రింద కోర్టు నోటీసులు

బండారు సత్యనారాయణ, టీవీ5 అసోసియేట్ ఎడిటర్ రాజేంద్ర ప్రసాద్, గాలి భానుప్రకాష్‌లపై మూడు సెక్షన్ల క్రింద విడివిడిగా కోర్టు నోటీసులను అందించినట్లు మంత్రి రోజా తరపు న్యాయవాది రవీంద్ర తెలిపారు. సమాజంలో ఒక గౌరవప్రదమైన స్థానంలో ఉన్న మహిళను కించపరిచేలా మాట్లాడటం, నిందలు మోపడం పది మందిలో అవమానపరచడం, సినీవర్గాల్లో చిన్నచూపు చూసేలా చేయడం లాంటివి జరిగిందన్నారు. ఈఅంశాలు మంత్రిని ఎంతో బాధించిందన్నారు. దీంతో పరువునష్టం కలిగించినందుకు 499, 500 ఐపీసీ క్రింద, మహిళపై నిందమోపి భయభ్రాంతులకు గురిచేసినందుకు ఐపీసీ 354, 506 సెక్షన్ల కింద కేసులు, ఇరువర్గాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు ఉన్నందున సెక్షన్ 153ఎ కింద కేసులు నమోదుచేసి నోటీసులు అందించామన్నారు. త్వరలో వారు విచారణకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు.

ఓటరు క్లైయిమ్స్‌ను త్వరితగతిన పరిష్కరించండి

ఓటరు క్లైమ్‌ల పరిష్కారంపై తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఓటర్ల జాబితాకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్స్‌ను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఓటరు జాబితాలో పెండింగ్ క్లైయిమ్స్‌లకు సంబంధించి క్షేత్రస్థాయిలో నగరి ఆర్డీవో కార్యాలయం నగరి, నింద్ర, ఎస్ఆర్‌పురం, వెదురుకుప్పం కార్వేటినగరం, పెనుమూరు తహసీల్దార్ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాకి సంబంధించి అందిన ఫారం 6,7,8 క్లైయిమ్స్‌ను నిర్ణీత గడువు లోపల నియమనిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. ఈనెల 23వతేదీ లోపు పెండెన్సీని పూర్తిస్థాయిలో తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఫారం-6,7,8 క్లైయిమ్స్‌ను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో పూర్తిగా బిఎల్ఓలు పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చిన ఫార్మ్‌ను ఎప్పటికప్పుడు డిస్పోస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్, ఫోటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్‌కి సంబంధించి చెక్‌లిస్ట్ జనరేట్ చేయాలన్నారు. ఆకస్మిక తనిఖీలో నగిరి ఆర్డీవో సుజన, సంబంధింత మండలాల తహసీల్దార్ లు,సిబ్బంది పాల్గొన్నారు.

బియ్యం బదులు రాగులు పంపిణీ : జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్



జేసి శ్రీనివాసులు

జిల్లాలోని 5,41,678 రేషన్ కార్డుదారులకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా డిసెంబర్ నెలలో బియ్యం, రాగులు, గోదుమ పిండి, చక్కెర, కందిపప్పు మొదలగు సరుకులు పంపిణీ చేయబడునని బియ్యం, బదులుగా రాగులు 1కేజీ నుండి 3కేజీల వరకు ఉచితంగా ఇవ్వబడునని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్డుదారులు 1 కేజీ నుండి 3 కేజీలు వరకు బియ్యం బదులుగా రాగులు పొందవలసినదిగా అందరూ ఎండియు ఆపరేటర్లు బియ్యంతో పాటు రాగులు ఒక కేజీ కార్తుదారులకు వారి అభీష్టం మేరకు రాగులు సెప్టెంబర్ నెలకు 232 ఎంటిఎస్ అక్టోబర్ నెలకు 177 ఎంటిఎస్ నవంబర్ నెలకు 130 కార్డుదారులకు పంపిణీ చేయడం జరగుతుందన్నారు. ప్రతి కార్డుదారుడు డిసెంబర్ నెలకు బియ్యంతో పాటు రాగులు ఒక కేజీ ఉచితంగా, కందిపపు కేజి రూ.67లకు, చక్కెర పిహెచ్‌హెచ్ (తెల్లకార్డుకు కేజీ రూ.17లకు, ఏఏవై కార్డుకు 1కేజీ రూ.13.50లకు, గోదుమపిండి కేజీ ప్యాకెటు రూ.16లు నగదు చెల్లించి పొందాలని, ఈ అవకాశాన్ని అందరూ కార్డుదారులు వినియోగించుకోవాలని తెలిపారు.

'జగనన్న ఆరోగ్యశ్రీ రెఫెరల్ చేయాలి'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఒ.ప్రభాకర్ దేవి చిత్తూరు అర్బన్ పరిధిలోని హెల్త్‌సెంటర్ ఫీల్డ్ స్టాఫ్‌కి వివిధ రకాల ఆరోగ్య కార్యక్రమాల యాప్‌లపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా మాతశిశు ఆరోగ్యం, గర్భిణీ స్త్రీల నమోదు వారికి ఇచ్చేటటువంటి ఆరోగ్య సేవలు, హైరిస్కు గర్భిణీ స్త్రీలను తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆసుపత్రికి పంపడం, రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీలకు సుక్రోస్ ఇంజక్షన్లు ఇవ్వడం వంటి అన్ని సేవలను ఆన్లైన్లో అప్లై చేయడటం, జగనన్న ఆరోగ్యశ్రీ రెఫెరల్ కేసులకు ఈ నెలలో పూర్తి చికిత్సలు, ఆపరేషన్లు పూర్తి చేయించి ఫాలోఅప్ చేయడం, ఆరోగ్య ఆసర అప్లోడ్, ప్రధానమంత్రి మాత వందన యోజనకు సంబంధించిన అన్ని అప్లికేషన్స్‌ని అప్లోడ్ చేయించి అర్హత కలిగిన వారందరికీ పారితోషకం అందేటట్లు చూడటం వంటి కార్యక్రమాలన్నింటిని ఎప్పటికప్పుడు అప్డేట్ చేయిస్తూ సూపర్వైజర్లు మానిటర్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరుఅర్బన్ పరిధిలోని హెల్త్‌సెంటర్ వార్డు హెల్త్ సెక్రటరీలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

2,3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు అవగాహన

ఓటరు జాబితా సవరణపై చర్చిస్తున్న ఆర్‌డిఒ చిన్నయ్య

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఓటర్ల జాబితా సవరణ -2024 కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో, కమిషనర్ డాక్టర్ జె.అరుణ కోరారు. మంగళవారం చిత్తూరు ఆర్డీవో కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం -2024పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ, ఏఈఆర్వోలు మాట్లాడుతూ.. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 2,3వ తేదీల్లో 'ప్రత్యేక ఓటరు నమోదు అవగాహన' కార్యక్రమాన్ని పోలింగ్ కేంద్రం స్థాయిలో నిర్వహించనున్నట్లు చెప్పారు. జనవరి 1, 2024కు 18 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్న వారు ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, జిల్లా సర్వేయర్ రషీద్ భాష, సీఎంఎం గోపి, ఇతర అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సగం కాలిన స్థితిలో మహిళ మృతదేహం

- కేసు నమోదు చేసిన పోలీసులు - ఆత్మహత్యే అంటున్న కుటుంబ సభ్యులు

మృతదేహం వద్ద పోలీసులు, మృతురాలి భర్త, కొడుకు

మృతురాలి ఫైల్‌ఫొటో

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల సమీపంలోని జగనన్న కాలనీ పక్కనున్న జర్నలిస్టులకు కేటాయించిన ఖాళీస్థలంలో మంగళవారం ఉదయం సగం కాలిన స్థితిలో మృతిచెంది ఉన్న మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పుంగనూరు సిఐ రాఘవరెడ్డి మహిళది హత్యా, ఆత్మహత్య అన్న కోణంలో స్థానికులను విచారించారు. సిఐ తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు కోటీశ్వరయ్య భార్య విజయలక్ష్మి (52) 9 నెలల క్రితం మేడపై నుంచి దిగుతూ కింద పడి కాలు విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందారు. శస్త్రచిక్సిత అనంతరం వైద్యుల సలహా మేరకు మాత్రలు మింగుతూ వస్తోందని, పలుమార్లు తాను కాలి నొప్పి భరించలేకుండా ఉన్నానని భర్తతో అనేదని తెలిపారు. ఈక్రమంలో సోమవారం రాత్రి భర్త, కుమారుడు విజయలక్ష్మి కలిసి భోజనం చేసి రాత్రి నిద్రకు ఉపక్రమించారని ఉదయం 5 గంటల ప్రాంతంలో ఇంటిలో విజయలక్ష్మి లేకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతంలో గాలించారని తెలిపారు. ఆదే సమయంలో మహిళ మృతి అన్న సమాచారాన్ని తెలుసుకొని సంఘటన స్థలానికి మతురాలి భర్త, కుమారుడు అఖిల్ చేరుకొని మృతి చెందినది తన తల్లేనని గుర్తించాడని, తమకు ఎవరి పైన అనుమానం లేదని తెలిపినట్టి పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసిన సీఐ హత్యా, ఆత్మహత్య అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మత్స్యకారులకు సబ్సిడీ వాహనాలు పంపిణీ

రూ.29.8లక్షలతో సబ్సిడీ: చిత్తూరు ఎంఎల్ఏ

సబ్సిడీ వాహనాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి మత్స్యకారులకు అండగా నిలబడుతున్నారని చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా పిఎంఎంఎస్‌వై కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి పలుసంక్షేమ కార్యక్రమాలను వర్చువల్‌గా ప్రారంభించారు. జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమానికి చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు భరోసాగా వారి వాణిజ్య వ్యాపారాలకు అవసరమైన సదుపాయాలను సబ్సిడీతో అందించడం జరుగుతున్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మత్స్యకారులకు అండగా నిలబడుతున్నారని తెలిపారు. వివిధ సామాజికవర్గాలకు చెందిన మత్స్యవ్యాపారం చేసుకునే లబ్దిదారులు మత్స్య సంపదను ఒక చోట నుండి మరో చోటకు సరఫా చేయుటకు వారి వాణిజ్య వ్యాపారాలకు అవసరమైన 4 చక్రాల వాహనాలను, ద్విచక్రాల వాహనాలను సబ్సిడీతో అందించడం జరుగుతున్నదన్నారు. ఆంధ్ర ఫిష్‌స్టాల్ లను ఏర్పాటు చేసి మత్స్య వ్యాపారం చేసుకునే వారికి ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతున్నదన్నారు. జిల్లాలో పిఎంఎంఎస్‌వై 2020-21, 2021-22 ద్వారా యూనిట్ ధర రూ.20లక్షలు గల ఆక్సిజన్ సిలిండర్లు, డ్రమ్‌లతో కూడిన 4చక్రాల వాహనాలను ముగ్గరు లబ్ధిదారులకు రూ.60లక్షలు విలువ కాగా వీటిని రూ.28లక్షల సబ్సిడీతో, యూనిట్ ధర రూ.75వేలు విలువ గల ఐస్‌బాక్స్‌తో కూడిన ద్విచక్ర వాహనాలను నలుగురు లబ్ధిదారులకు రూ.3లక్షలు విలువ కాగా వీటిని రూ.1.80లక్షలతో సబ్సిడీతో పంపిణీ చేయడమైనది. కార్యక్రమంలో లబ్ధిదారులు జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మత్స్యకారులు, అధికారులు పాల్గొన్నారు.

చెన్నై నుండీ చేపలు తీసుకొచ్చి అమ్ముకుంటున్నా..

- రాజారావు, బంగారుపాళెం మండలం

బంగారుపాళెం సొసైటిలో గత 15 ఏళ్లుగా సభ్యుడిగా ఉన్నాను. చెన్నై, వేలూరు నుండి చేపలు తీసుకుని వచ్చి స్థానికంగా అమ్మకాలు జరుపుతుంటా. చేపలు తీసుకురావడానికి గతంలో చాలా ఇబ్బందులు పడేవాళ్లం. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 4 చక్రాల ఈచర్ వాహనాన్ని సబ్సిడీతో అందించడం ద్వారా నా కుటుంబం అభివద్ధిలోకి వస్తుందని ఆశిస్తున్నాను.

మత్స్యకారులకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి

- హారిక, పుంగనూరు

గత 10 ఏళ్లుగా చేపల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాను. గతంలో ఏ ప్రభుత్వాలు మత్స్యకారుల మేలు కోసం ఇంతగా ఆలోచించలేదు. చేపల వ్యాపారం చేసుకోవడానికి ప్రభుత్వం సబ్సిడితో అందించిన ద్విచక్ర వాహనం చాలా ఉపయోగపడుతుంది. దీని ద్వారా మా కుటుంబఆర్థిక పరిస్థితి మరింత మెరుగుపడుతుంది.

గర్భిణులు తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను ఉపయోగించుకోవాలి

డిఎం అండ్ హెచ్ఒ ప్రభావతిదేవి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

గర్భిణులు తల్లిబిడ్డ ఎక్స్ప్రెస్, 104 కాల్ సెంటర్‌ను ఉపయోగించుకొని హైరిస్కు గర్భవతులు, సివియర్ అనీమియాతో ఉన్న గర్భిణీ స్త్రీలు, ఐరన్ సుక్రోస్ కోసం ఇంటి నుండి మీరు 104 కాల్ సెంటర్‌కు కాల్ చేసి 4 నంబరును ఎంచుకొని గర్భిణి జాబితాను చెప్పి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ప్రభావతిదేవి అన్నారు. మంగళవారం స్థానిక డిఎం అండ హెచ్ఒ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో డిఎం అండ్‌హెచ్ఒ మాట్లాడుతూ అభ్యర్థనను చేసిన తర్వాత హైరిస్కు గర్భిణి కోసం 48 గంటలలోపు సివియర్ అనీమియా గర్భిణీ స్త్రీలు, ఐరన్ సుక్రోస్ కోసం 24 గంటలలోపు రవాణా ఏర్పాటు చేయబడుతుందని అన్నారు. హైరిస్ గర్భిణీని ఇంటివద్ద నుండి హాస్పిటల్‌కి మాత్రమే రవాణా చేయబడుతుందని, సివియర్ అనీమియా గర్భిణీ స్త్రీలను, ఐరన్ సుక్రోస్ కేసెస్‌ని ఇంటివద్ద నుండి హాస్పిటల్‌కి, హాస్పిటల్ నుండి ఇంటి వద్దకు చేరవేయబడునని తెలిపారు. వైద్య అధికారులు తప్పనిసరిగా హైరిస్క్ గర్భిణీ స్త్రీని అధిక ప్రమాదంగా ధవీకరించాలని, మాతా శిశు సంరక్షణ కార్డ్‌లో వివరాలను నమోదు చేయాలన్నారు. అలాగే సివియర్ అనీమియా గర్భిణీ కోసం తప్పనిసరిగా అనుసరించాలన్నారు. హైరిస్క్ గర్భిణీ స్త్రీలను, సివియర్ అనీమియా గర్భవతులను రవాణా చేయడానికి తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

డిఎంఅండ్ హెచ్ఒ ప్రభావతిదేవి

వెంకటేశ్వరస్వామి ఆలయంలో సంప్రోక్షణ

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రానికి సమీపంలోని పరుష వెంకటేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ సంప్రోక్షణ, కళ్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం నుంచి మూడు రోజుల పాటు ఈ పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తామన్నారు.

కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-సదుం: స్థానిక మహాత్మా జ్యోతిబాపులే గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పవన్‌కుమార్ కడప జిల్లాలో జరిగిన అంతర్ రాష్ట్ర అండర్-14 పోటీల్లో చిత్తూరు జిల్లా తరుపున పాల్గొని ప్రతిభ కనబరిచారన్నారు. దీంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. పవన్‌కుమార్‌ను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

లబ్ధిదారులకు సమన్యాయంగా పట్టాలివ్వాలి

- టిడిపి, జనసేన నేతల డిమాండ్

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని టిఆర్ పురం గ్రామస్తులకు సమన్యాయంగా ఇంటి పట్టాలు ఇచ్చితీరాల్సిందేనని టిడిపి, జనసేన నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం జనసేన నేత పొన్నా యుగంధర్ ఆధ్వర్యంలో టిఆర్ పురంలో నిరసన తెలిపారు. రాత్రికి రాత్రి జెసిబిలు పెట్టి ఆక్రమించుకోవడానికి కారణమేంటని ప్రశ్నించారు. లబ్ధిదారులకు ఎట్టి పరిస్థితుల్లో న్యాయం చేసి తీరాల్సిందే అన్నారు. కాని పక్షంలో మరింత ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

పాఠశాలలో అన్నదానం

ప్రజాశక్తి-గుడుపల్లి: మండలంలోని శెట్టిపల్లి పంచాయతీ సర్పంచ్ ఎల్లప్ప జన్మదినం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అన్నదానం చేశారు. మంగళవారం డెఫ్ అండ్ డెం పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం చేసి దుప్పట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ పుట్టినరోజు సంబరాలకు డబ్బులు దుర్వినియోగం చేయకుండా సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

'నారాయణ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-నగరి: నగరిలోని నారాయణ పాఠశాల విద్యార్థులు మాస్టర్ అరేటర్ కాంటెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ధరణి, లినీషా, రిషాన్‌లు కాంటెస్ట్‌లో పాల్గొన్నారు. విద్యార్థులను పాఠశాల ఎజిఎం కిషోర్ అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎంఎం కార్తీక్, ఆర్ఐ కిరణ్, ఎఓ విజయ్, విపి గాయత్రి పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుపై జేసీ సమీక్ష

ప్రజాశక్తి-పెద్దపంజాణి: ఓటరు నమోదు, తొలగింపు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని చిత్తూరు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఓలతో సమీక్షించారు. కార్యక్రమంలో పలమనేరు ఆర్డిఓ మనోజ్ రెడ్డి, తహసిల్దార్ ఫణికుమార్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

అధికారిక కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించండి

- జిల్లా వైద్యాధికారి గుణశేఖర్

ప్రజాశక్తి-శాంతిపురం: అధికారిక కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించడంతో పాటు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా వైద్యాధికారి గుణశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం శాంతిపురం సచివాలయంలో రామకుప్పం, శాంతిపురం పిహెచ్‌సి వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష, ఫామిలీ డాక్టర్ కాన్సెప్ట్ గురించి దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, శివకుమారి, దీప, శశిధర్, పూజిత పాల్గొన్నారు.

ఆసుపత్రిలో తనిఖీలు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని తూగుండ్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ప్రభావతి తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పలు రికార్డులు పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆరాదీశారు. ప్రజారోగ్య దృష్ట్యా చేపట్టాల్సిన పలు కార్యక్రమాలపై వైద్యులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ

ప్రజాశక్తి-సదుం: స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో అధికారులు మంగళవారం విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఇటీవల జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 653మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 53మంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించామన్నారు. కాగా మంగళవారం కంటి అద్దాలు అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌సి డాక్టర్ పుష్పకుమారి, నరసింహులు, ఉదయ్‌భాస్కర్, నీలకంఠ, శ్రావణి, రేవతి, కవిత, హరి, నాగమ్మ పాల్గొన్నారు.

వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించండి

ప్రజాశక్తి-సదుం: స్థానిక బాలుర, బాలికల వసతి గృహాలలో పరిశుభ్రత పాటించాలని డివిజనల్ యూనిట్ అధికారి విద్యాసాగర్ అన్నారు. మంగళవారం బిసి బాలికల వసతి గృహ సంక్షేమ అధికారి మహేశ్వరికి చిత్తూరు డిఎంహెచ్‌వో నుండి జారీ చేసిన ముందస్తు ఎపిడమిక్ నోటీసును అందజేశారు. త్రాగు నీరు, మరుగుదొడ్ల శుభ్రత పాటించాలని, దోమలు వృద్ధి అయ్యే పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహ సంక్షేమ అధికారి మహేశ్వరీ, ఎంపిహెచ్ఓ ఉదయ్‌భాస్కర్, హెల్త్ సూపర్ వైజర్ నీలకంఠ, సిహెచ్ఓ శ్రావణి, ఆశా వర్కర్ రేవతి పాల్గొన్నారు.

వైసిపి పాలనలో బీసీలకు అన్యాయం

- పదిశాతం రిజర్వేషన్ తగ్గించి 16వేల పదవులు దూరం
- అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో టిడిపి, జనసేన, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: వైసిపి పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్సీ గౌనివాని శ్రీనివాసులు అన్నారు. మంగళవారం చిత్తూరు ఆర్‌ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి టిడిపి రాష్ట్ర పార్టీ మాజీ ఎంపి నిమ్మల కృష్ణప్ప ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. తాడి బోయిన చంద్రశేఖర్‌యాదవ్ పరిశీలకులుగా హాజరైయ్యారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్ల పరిపాలనలో వైసిపి బీసీలను మోసం చేసిందన్నారు. 10శాతం రిజర్వేషన్ తగ్గించి 16800వందల పదవులు లేకుండా బీసీలకు అన్యాయం చేసిందన్నారు. 56బిసి కుల కార్పొరేషన్‌లకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేయడం, విదేశీవిద్య, స్కిల్ డెవెలప్మెంట్ స్టడీ సర్కిల్ వంటి విద్యా పథకాలు ప్రభుత్వ వైఫల్యంతో నీరుగారిపోయాయన్నారు. అదేవిధంగా బిసి కార్పొరేషన్ నిధులు రద్దు చేయడం బిసి సబ్ ప్లాన్ నిధులు రూ.75వేల కోట్లు నిధులు పక్కదారి పట్టించడం దారుణమన్నారు. బిసిలకు ప్రభుత్వ నామినేటెడ్ పదవులు, కొలువుల్లోనూ కనీస న్యాయం చేయకపోగా తప్పుడు కేసులు, హత్యలు జరుగుతుండటం బాధాకరమన్నారు. కంటి తుడుపు చర్యగా సామాజిక సాధికార బస్సు యాత్ర చేయడం మరోసారి మోసం చేయడానికే అన్నారు. వైసిపి దుర్మార్గ పాలనను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. టిడిపితో సామాజిక న్యాయం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కోదండయాదవ్, సిఆర్ రాజన్, షణ్ముఖరెడ్డి, వెంకటేష్‌యాదవ్, త్యాగరాజన్, జనసేనపార్టీ నాయకులు ఆరని కవిత, మాజీ మేయర్ కటారి హేమలత, సిపిఐ నాయకులు నాగరాజు, మునిరాజ, ఈశ్వర్, మునిరత్నంరెడ్డి, ధరణిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-కార్వేటినగరం: సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రాభివృద్ధి జరిగిందని వైసిపి మండల కన్వీనర్ శేఖర్‌రాజు అన్నారు. మంగళవారం మండలంలోని గాజంకి సచివాలయంలో ఎపికి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సర్పంచ్ హరోహరరెడ్డి, చిన్నబ్బరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పురంధర్, మురగయ్య, రాజారెడ్డి, దొరస్వామి, దాము పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని రాజుపల్లి, మదనపల్లి సచివాలయ పరిధిలో సర్పంచ్ నర్మదా, నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఎపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నగేష్‌రెడ్డి, రమేష్, బాగారెడ్డి, జిడి బాబు, తమ్మిరెడ్డి, పూల శంకర్ రెడ్డి, రమేష్, కృష్ణప్ప, మంజుల పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కేఎం కండ్రిగ సచివాలయంలో ఎపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రవళిక ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ఎంపిపి శిరీష్‌రెడ్డి, కిషోర్ కుమార్‌రెడ్డి, ఖాన్ బాషా, అశోక్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.



పెద్దపంజాణీలో

చిత్తూరుఅర్బన్: జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ప్రభుత్వానికి బలమని ఎంఎల్‌ఎ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం చిత్తూరు రూరల్ మండలం పెద్దిశెట్టిపల్లి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో జగన్ ఎందుకు మరోమారు సిఎం కావాలో ప్రజలకు వివరించేందుకు ప్రతి ఓటరును కలిసి ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.

శ్మశానవాటిక నిర్మాణానికి రూ.10లక్షల విరాళం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక కైలాసపురంలో ఆర్యవైశ్య సంఘం నేతృత్వంలో నిర్మిస్తున్న శ్మశానవాటిక (క్రిమిటోరియం) నిర్మాణానికి వైసిపి నాయకులు ఎపిఎస్ ఆర్టీసి వైస్ ఛైర్మెన్ విజయనందరెడ్డి రూ.10 లక్షలు విరాళం మంగళవారం స్థానిక కొంగారెడ్డిపల్లిలోని తన కార్యాలయంలో ఆర్యవైశ్య సంఘం నేతలకు అందజేశారు. క్రిమిటోరియం సెంటర్ నిర్మాణం కోసం పదిలక్షల విరాళం ప్రకటించిన విజయానందరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అందజేయడంపై ఆర్యవైశ్య సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

జీతాలు చెల్లించాలని ఏఐటియూసి నిరసన

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: గ్రీన్ అంబాసిడర్లకు వెంటనే జీతాలు చెల్లించాలని ఎఐటియూసి ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఏఐటియుసి చిత్తూరు నియోజకవర్గ కార్యదర్శి దాసరి చంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ కే. రమాదేవి మాట్లాడుతూ కార్మికులు నెలంతా పనిచేస్తే జీతాలు సక్రమంగా చెల్లించకపోవడం అన్యాయం అన్నారు. 25నెలలుగా జీతాలు చెల్లించకుంటే వాళ్లు ఎలా బతకాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి యస్.గోవిందస్వామి, నాయకులు. లత, గజేంద్రబాబు, చంద్రబాబు, వెంకటేష్, కృష్ణయ్య, మురళి, యేసు, భవ్య, మాధవి, అమ్ము, కుప్పమ్మ, మునస్వామి కార్మికులు పాల్గొన్నారు.

విద్యా ప్రణాళికలు సిద్ధం చేయండి

- డీఈవో విజేంద్రరావు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: విద్యా ప్రణాళికలు సిద్ధం చేయాలని డిఈవో విజేంద్రరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల హెచ్‌లకు అవాస ప్రాంత, పాఠశాల అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణా కార్యక్రమాన్ని ఎంఈవో నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో ఉపాధ్యాయులకు విద్యా ప్రణాళికలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 రమేష్‌బాబు పాల్గొన్నారు.

కార్వేటినగరం: ప్రతి పాఠశాలలోను విద్యాప్రణాళికలో భాగంగా విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఎంఈవో వియజకుమార్ అన్నారు. మంగళవారం ఎంఆర్‌సి భవనంలో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఆవాస ప్రాంత, అభివృద్ధి ప్రణాళికపై చర్చించారు. 5 నుండి 18 సంవత్సరాల విద్యార్థుల వివరాలను నమోదు చేయాలన్నారు. అలాగే విద్యార్థులకు విద్యానైపుణ్యాలను పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. ఎంఈవో-2 మనోజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నవజాత శిశువులను ప్రత్యేక శ్రద్ధతో చూడండి

ప్రజాశక్తి-యాదమరి: నవజాత శిశువులను అత్యంత జాగ్రత్తగా చూసుకోవాలని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ అన్నారు. యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కీనాటంపల్లిలో మంగళవారం ఆయన నవజాత శిశువును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నవజాత శిశువులను అత్యంత జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. పుట్టిన తర్వాత చిన్నారి మృతి చెందకుండా అత్యంత జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ప్రధానంగా ఇన్ఫెక్షన్ వల్లనే నవజాత శిశు మరణాలు చెందుతారన్నారు. కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయించుకోవడం వల్ల వీటిని నివారించవచ్చని, అలాగే 28 రోజులపాటు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి దిల్షాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్‌వియూలో ఘర్షణ

- క్యాంటీన్ వద్ద బయట వ్యక్తుల బాహాబాహి
- భయాందోళనలో విద్యార్థులు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గత కొంతకాలంగా బయట వ్యక్తుల అసాంఘిక కార్యకలాపాలతో వర్సిటీ వాతావరణం మొత్తం పూర్తిగా గాడి తప్పింది. వర్సిటీలో ఉదయం, సాయంకాలం సమయంలో వర్సిటీకి అనుబంధంగా ఉన్న పూర్వ విద్యార్థులు, వర్సిటీలో చదువుతున్న విద్యార్థులు కాకుండా బయట వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలతో పాటు కొన్ని అనైతిక కార్యక్రమాలకు కూడా ఎస్ వి యూనివర్సిటీ అడ్డగా మారిందని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు విషయం విద్యాలయం ఉపకులపతి, రిజిస్ట్రార్ కు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినా భద్రతా సిబ్బందిని పెంచడంలో ఉన్నతాధికారులు పూర్తిగా విఫలమయ్యారని విద్యార్థి సంఘాల నేతలు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం వర్సిటీ క్యాంపస్‌లో క్యాంటీన్ ఎదుట బయట వ్యక్తులు రెండు గ్రూపులుగా వచ్చి బాహాబాహీగా కొట్టుకోవడంతో అక్కడున్న సిబ్బంది, విశ్రాంత బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. దీంతో ఏమీ తోచని దిక్కులేని స్థితిలో కొంత మంది విద్యార్థులు నేతలు వెంటనే వర్సిటీ పోలీస్ స్టేషన్ కి చరవాణి ద్వారా

పూర్తిస్థాయిలో దారి తప్పిందని చెప్పవచ్చు. వర్సిటీ పాలకుల ఉదాసీనత వ్యవహారంతో పరిస్థితిలో భద్రత వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని విద్యార్థి సంఘాల నేతలు, బోధన, బోధనేతర సిబ్బంది ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వర్సిటీ ఉన్నతాధికారులు భద్రతా సిబ్బందినీ పెంచి బయట వ్యక్తులు వర్సిటీలో క్యాంపస్‌లోకి రానివ్వకుండా గట్టి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో అఖిల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఐఎంఎ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ జనార్ధన్

ప్రజాశక్తి -రేణిగుంట: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా రేణిగుంట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు పేద ప్రజల డాక్టర్ శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ అధినేత డాక్టర్ జనార్ధన్‌ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు మంగళవారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. పేద ప్రజల డాక్టర్ జనార్ధన్ తిరుపతి జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు నిర్వా హకులు, వ్యాపారులు, ఆయన సన్నిహితులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జనార్ధన్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి తనకు ఈ పదవి ఇచ్చినందుకు అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. .ఇటీవల కాలంలో హాస్పిటల్స్ పైన రోగి బంధువులు కొన్ని సందర్భా లలో దాడులు చేసిన విషయాలు ఉన్నాయని రోగికి ప్రాణం పోయడమే తప్ప డాక్టర్లు చేసేది సేవ అన్నారు. కొన్ని సమ యాలలో రోగి కి వైద్యం సహకరించక చనిపోతే అటువంటి విషయాలపై తాము సొంతంగా విచారణ చేపట్టి ఒకవేళ వైద్యుల నిర్లక్ష్యం అయితే దాని పట్ల కఠిన చర్యలు తీసుకుం టామని ఈ సందర్భంగా తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షు లుగా ఎన్ను కున్నందుకు సహకరించిన ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యంకు ఆయన ఎంతో రుణపడి ఉంటానని తెలిపారు. అనంతరం ఆయనకు ఆశాసంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు బిసి విద్యార్థి సంఘర్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటాద్రి యాదవ్ ముస్లిం మైనార్టీ నాయకులు ఆర్ఎం రఫీ ఉల్లా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.

కరాటే విజేతకు సన్మానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : యూనివర్సిటీ స్థా యి జిల్లా డిగ్రీ కళాశాలల పరిధి కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించిన జగదీశ్వర్‌ను మంగళవారం పలువురు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థికి యూనివర్సిటీ స్థాయిలో బంగారు పతకం లభించింది. 2023-24 విద్యాసంవ త్సరానికి సంబంధించి తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని డిగ్రీ కళాశా లల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించింది. ఇందులో భాగంగా విశ్వ విద్యాలయంలో నిర్వహించిన కరాటే పోటీల్లో 117 కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో టిఐ బీఎస్సీ, బిఐఓ ప్రథమ స్థానం సాధించారు. యూనివర్సిటీ ఉన్నతాధికారు ల నుంచి బంగారు పతకం అందు కున్నాడు. కళాశాల సిబ్బంది జగదీశ్వర్ కు అభినందన సభ ఏర్పాటు చేశా రు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ క్రీడ ల తో మంచి ఆరోగ్యం, పేరు ప్రతిష్టలు వస్తా య న్నారు. ఈ కార్య క్రమంలో కళాశాల వ్యాయా మ అధ్యాపకులు సూర్యబాబు, వైస్ ప్రిన్సిపాల్ కోటేశ్వరయ్య, పి సుజన, నరసింహారెడ్డి, మురళీమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

క్రైం న్యూస్

అంగన్వాడీ టీచర్ ఆత్మహత్య

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: అనారోగ్యంతో మనస్థాపానికి గురై వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రాగిమానుపెంట గ్రామంలో చోటుచేసుకుంది. సిఐ నాగరాజురావు వివరాల మేరకు.. రాగిమానిపెంటకు చెందిన లోకనాథం భార్య సుకన్య(38) అంగన్వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తోంది. అనారోగ్య కారణాలతో ఆదివారం విషం తీసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గుర్తించిన కుటుంబీకులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో రాణిపేట సిఎంసికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్వాడీ టీచర్ మృతికి సిఐటియు సంతాపం

అంగన్వాడీ టీచర్ సుకన్య మృతికి సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షుడు వాడ గంగరాజు, జిల్లా కార్యదర్శి ఎస్ షకీల సంతాపం తెలిపారు. వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఐసి డిఎస్‌లో సేవలు అందించి అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వారి కు టుంబానికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో గర్భిణీ మృతి

ప్రజాశక్తి-శాంతిపురం: మండలంలోని ఎస్ గొల్లపల్లి క్రాస్ వద్ద వడ్డివాని కొత్తూరులో అను మానాస్పదంగా గర్భిణీ మృతి చెందిన సంఘటన మంగళవారం వెలుగుచూసింది. మృతిరాలి కు టుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు.. కుప్పం మండలం చిన్న సల్లారసులపల్లె శంకరప్ప కు మార్తె శోభ(20), శాంతిపురం మండలం వడ్డివాని కొత్తూరుకు చెందిన లక్ష్మిశంకరప్ప కుమారుడు బాలాజీ(25)లకు ఐదు నెలల క్రితం వివాహం జరిగింది. సోమవారం రాత్రి భోజనం అనంతరం నిద్రించిన శోభ మంగళవారం శవమై కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. శోభ నాలుగు నెలల గర్భిణీగా కుటుంబ సభ్యులు తెలిపారు. మృతిరాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-కుప్పం: మండలంలోని మల్లానూరు రైల్వే స్టేషన్ పరిధిలో రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు.. మంగళవారం ఉదయం 8గంటల సమయంలో బెంగళూరు-చెన్నై రైల్వే ట్రాక్‌పై మృతి చెందినట్లు గుర్తించామన్నారు. సుమారు 60 సంవత్సరాల వయస్సు ఉంటుందన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ఖోఖో పోటీల్లో జిల్లాకి మొదటి స్థానం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: అండర్-14 ఖోఖో పోటీలలో చిత్తూరు జిల్లా మొదటి స్థానం సాధించినట్లు డీఈవో విజయేంద్రరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో గత మూడు రోజులుగా నిర్వహించిన జిల్లా అండర్-14 ఖోఖో పోటీలలో 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారుతీ పోటీల్లో చిత్తూరు జిల్లా బాలుర జట్టు మొదటి స్థానం, కర్నూలు జిల్లా రెండో స్థానం, ప్రకాశం జిల్లా మూడో స్థానంలో నిలిచినట్లు వివరించారు. బాలిక జట్టులో చిత్తూరు జిల్లా మొదటి స్థానం, శ్రీకాకుళం జిల్లా రెండో స్థానం, ప్రకాశం జిల్లా మూడోస్థానం సాధించినట్లు చెప్పారు. గ్రామీణ క్రీడల్లో ప్రోత్సహించే ఉద్దేశంతో గ్రామీణ క్రీడలను నిర్వహస్తున్నామని, ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకరి ఛైర్మన్ కుమార్‌రాజా, జెడ్పిటిసి సోమశేఖర్, సర్పంచి ఉమాదేవి, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మహా ధర్నాను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి-పలమనేరు: విజయవాడలో ఈ నెల 27, 28తేదీలలో కార్మిక సంఘాల ఐక్య వేదిక, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగబోయే మహా ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్ గుప్తా పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం నెలకు 26వేలు నిర్ణయించి అమలు చేయాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, టైం స్కేల్, డైలీవేజ్, కంటింజెంట్ ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలనే డిమాండ్‌లతో ధర్నాకు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. కార్మికులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

చంద్రబాబు రుణం తీర్చుకుందాం..

- ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్

ప్రజాశక్తి-కుప్పం: మండలంలోని కోటలూరు పంచాయతీలో మంగళవారం ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో 'గతం గుర్తు చేసుకుందాం.. చంద్రబాబు రుణం తీర్చుకుందాం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కుప్పాన్ని ప్రపంచ చిత్రపటానికి తెలియజేసిన చంద్రబాబు రుణం తీర్చుకోవాల్సి ఉందన్నారు. కాగా వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును అత్యధిగా మెజారిటీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వైసికి చెందిన 50కుటుంబాలు ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మునిరత్నం పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని పెద్ద చెల్లారగుంట గొల్లచీమలపల్లి పంచాయతీ పరిధిలోని కాజీపేట పరిధిలో మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఆయన ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వ అవినీతి, అక్రమాలకు సంబంధించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కిషోర్‌గౌడ్, సుబ్రమణ్యంశెట్టి, శేషు, సుబ్రమణ్యంరెడ్డి, పరమేష్ పాల్గొన్నారు.

ఘనంగా పులివర్తి జన్మదిన వేడుకలు

పులివర్తి నాని జన్మదినం సందర్భంగా చిత్తూరులో అన్నదాన కార్యక్రమం

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు పార్లమెం టరీ టిడిపి అధ్యక్షులు పులివర్తి నాని జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. నగరంలో పలు ప్రాంతాల్లో అభిమా నులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి దుర్గా చౌదరి, నాయకులు ప్రభుతేజ, గూరేష్, గిరీష్, సందీప్, చైతన్య, నవీన్ పాల్గొన్నారు.

వెదురుకుప్పం: చిత్తూరు పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు పులివర్తినాని జన్మదినం పురస్కరించుకొని మంగళవారం పలువురు వెదురుకుప్పం నేతలు శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు లోకనాథ్‌రెడ్డి, మోహన్‌మురళి, ముని చంద్రారెడ్డి, చెంగలరాయరెడ్డి, బాబురెడ్డి, రాజారెడ్డి, భాస్కర్ నాయుడు,జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE II[ND] ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No.342 of 2022

Between
B.Purushotham,
S/o M.C.Balakrishnan ....Plaintiff
And
D.Kuppuswamy and another ...Defendants

SUMMONS TO 1[ST] DEFENDANT/RESPONDENT

To
D.KUPPUSWAMY
S/o Dakshanamoorthy,
aged about 70 years, Hindu,residing at 34-287,Old street, Murakambattu, Chittoor Town, Chittoor District

Sir, Please take summons that the above suit **O.S.No. 342 of 2022** along with **I.A No. 444 of 2022** filed by plaintiff against you and the same is stands posted to **17.12.2023** for your apperance. If you do not appear on **17.12.2023 at 10-30 AM.** before this Hon'ble court either in person or through an advocate the matter will be decided exparte.

M.CHANDRASEKHAR
Advocate for Plaintiff
Place: Chittoor, Date: 21/11/2023

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE:PALAMANER
O.S.No.110 of 2016

Between :
Saptagiri Grameena Bank, Ogu,
reptd. by its Regional Manager Madanapalle ......Plaintiff
And
1. C. Narayana Reddy (Died)
2. G.Krishna Reddy,
3. Smt. Vijayamma, ...Defendants

NOTICE

To,
Smt. Vijayamma,
W/o. Late. C. Narayana Reddy,
Padigalakuppam Village,
Cheldiganipalle Post,
V. Kota Mandal, Chittoor District.

Whereas the above suit filed by the Plaintiff bank against you for recovery of the suit amount of Rs. 47,735/- with further interest and costs is posted to 15.12.2023 for your notice. If you have any abjection, you can file the same in person or through your counsel on 15.12.2023 at 10.30 AM in the above case before this Hon'ble court, failing which the matter will be decided in your absence.

Sd/ P. PARAMASIVAPPA, B. Com., LL.B.,
ADVOCATE FOR PLAINTIFF